


# కరపత్రం


SINCE 2014

బుధవారం డిసెంబర్ 11 2024 | సంపుటి :0 | సంచిక : 63 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: ఎన్ని ఇబ్బందులొచ్చినా 'ప్రజావాణి' కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారం అవుతున్నాయి. ప్రతి పౌరుడికి నమ్మకం కలిగేలా ప్రజావాణి నిర్వహిస్తున్నాం. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రజల అవసరాలు తీర్చాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. మీ కోసమే మేం ఉన్నామనే భావన అధికారులు.. ప్రజలకు కల్పించాలి. రాజ్యాంగ పీఠికలోని లక్ష్యాలను ప్రజలకు అందించాలని ప్రయత్నిస్తున్నాం" అని భట్టి విక్రమార్క తెలిపారు.





## కుటుంబ వివాదం.. స్పందించిన మోహన్‌బాబు



- ఏ ఇంట్లోనైనా సోదరుల మధ్య గొడవలు సహజమని ప్రముఖ సినీనటుడు మోహన్‌బాబు అన్నారు.
- ఇంటి గొడవలను వారు అంతర్గతంగా పరిష్కరించుకుంటారని చెప్పారు.
- తమ ఇంట్లోనూ అలాంటి విభేదాలు వచ్చాయన్నారు.

2 లో

## హైడ్రా కమిషనర్‌ను కలిసిన కామారెడ్డి ఎమ్మెల్యే.. 5 కంపెనీలపై ఫిర్యాదు



హైదరాబాద్, రెజిమెంటల్ బజార్: చెరువులను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతోన్న పలు కంపెనీలపై కామారెడ్డి భాజపా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో రంగనాథ్‌ను కలిసిన ఎమ్మెల్యే.. పలు కంపెనీల పేర్లను ప్రస్తావిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై ప్రభుత్వం స్పందించకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. రెండు నెలల క్రితమే చెరువుల కబ్జాపై తాను మాట్లాడినట్ల చెప్పారు. అయితే, తాను మాట్లాడిన 10 రోజుల తర్వాత.. అనుమతులు ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లబోమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిపారు. "చెరువులు కబ్జా చేశారు. అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. 5 కంపెనీలకు అనుమతి ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కొత్త నాటకానికి తెర లేపింది. ఈ 5 సంస్థల విషయంలో అక్రమంగా అనుమతులిచ్చిన అధికారులు, వాటికి అండగా ఉన్న ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవాలి. భూ ఆక్రమణలను అరికట్టేందుకు ప్రభుత్వం నూతనంగా చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది" అని ఎమ్మెల్యే అన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శీతాకాల విడిది..

ఏర్పాట్లపై తెలంగాణ సీఎస్ సమీక్ష



- శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హైదరాబాద్ రానున్నారు.
- డిసెంబరు 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉండనున్నారు.

2 లో

## ఎస్ఎం కృష్ణ మృతికి ప్రధాని సంతాపం



మిగతాది 2లో

## "సర్కారు కొత్త రూల్..!"




**శాసనసభ ఆవరణలో ఫొటోలు, వీడియోల చిత్రీకరణపై నిషేధం..!**

మిగతాది 2లో

# ఉద్యమ తల్లే మా తల్లి..

## హస్తం గుర్తు తల్లిని ఆమోదించం: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్: గ్రాండ్‌గా ఉండే తెలంగాణ తల్లిని తీసి.. బీద తల్లిని పెట్టామని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్తున్నాడని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూలేరన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయి. పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు. తెలంగాణ ప్రత్యేకతే బతుకమ్మ. మహిళలకేమో విగ్రహాలు.. మగవాళ్లకేమో వరాలా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు స్థలాలు, డబ్బులిస్తామన్నరు. గుర్తింపునకు మల్లు స్వరాజ్యం, విమలక్క, సంధ్య పనికిరారా అని ప్రశ్నించారు. గ్రాండ్‌గా ఉండే తల్లిని తీసేసి.. బీద తల్లిని పెట్టినమని రేవంత్ గొప్పలు చెప్తుండు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అన్ని ప్రశ్నించారు.

మీ నోటి నుంచి ఎరుకల నాంచారమ్మ, బీడీ కార్మికుల మహిళల పేరు రాలేదన్నారు. ఉద్యమ కాలంలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లిని మార్చారని విమర్శించారు. విగ్రహం పెట్టామని చెప్పి సామన్య మహిళలకు ఇచ్చిన హామీలు ఎగ్గొడతారా అని నిలదీశారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు ఎవరూ భయపడరని తెలిపారు.

## పోలీసుల దాడిలో గాయపడ్డ ఆశావర్కర్లను పరామర్శించిన కేటీఆర్

- పోలీసుల దాడిలో గాయపడి ఉస్మానియా ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.
- ఎవరికీ భయపడవద్దని, మీకు మేం అండగా ఉన్నామని ఈ సందర్భంగా ఆయన వారికి ధైర్యం చెప్పారు.
- అందరి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.
- అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. ఆశావర్కర్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై



ఇచ్చిన హామీ మేరకు తమ వేతనాన్ని రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్‌లు సోమవారం హైదరాబాద్‌లో ధర్నాకు దిగారు. ధర్నాలో ఉన్న ఆశావర్కర్లను చెదరగొట్టేందుకు పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. మహిళలు అన్న గౌరవం లేకుండా మగ పోలీసులు వారిపై దౌర్జన్యం చేశారు. చీరకొంగులు లాగి అసభ్యంగా ప్రవర్తించారు. దుర్భాషలాడారు. పోలీసుల దాడిలో గాయపడిన పలువురు ఆశావర్కర్లు ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. కేటీఆర్ వారిని పరామర్శించారు.

### రాహుల్‌జీ మీరు చేసింది సరైనదైతే.. మిమ్మల్ని అనుసరించిన మాకెందుకు అనుమతి లేదు..? : కేటీఆర్



2లో

# సంపాదకీయం

## కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్క సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో విజయోత్సవాలు చేసుకోవడం సహజమే. విజయోత్సవాలు జరుపుకునే సందర్భంలో తాము ఏం సాధించాం అనేది చెప్పడం మన సంప్రదాయంలో పరిపాటి. అయితే, ఈ సంవత్సర కాలంలో ఏమైనా పొరపాట్లు చేశామా, తప్పుడు నిర్ణయాలు తీసుకున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకునే సత్సంప్రదాయం లేకపోవడం పాలక పార్టీలు బలహీనపడడానికి కారణమవుతుందనడం సత్యదూరం కాదు. ఈ విషయంలో బీఆర్ఎస్ ఓటమే ఒక పెద్ద ఉదాహరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర నిర్వహించిన ఆ పార్టీ అప్పుడప్పుడు ఆత్మపరిశీలన చేసుకొని ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసే పద్ధతి అవలంభించి ఉంటే అంత సులభంగా ఓడిపోయేది కాదు. ఏ పార్టీకైనా ఒక్క విజయం కొంతకాలమే నిలుస్తుంది. పోయిన ఎన్నికలలో చాలా 'హంగులు' ఉన్న భారతీయ జనతా పార్టీ సైతం జాతీయ స్థాయిలో మెజారిటీ సాధించలేకపోయింది. ప్రజలు ఒక పార్టీని ఓడించి, మరో పార్టీని గెలిపించి తమకు మెరుగైన పాలన, తమ సమస్యలకు ఏదో పరిష్కారం రాకపోతుందా అని ఎదురుచూస్తుండే ఆశాజీవులుగా మిగిలిపోతున్నారు.

కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కొన్ని వాగ్దానాలు చేసింది. గెలిచిన తర్వాత ఆ వాగ్దానాలను అమలు చేయడానికి తలక్రిందులు అవుతోంది! బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల మీద వడ్డీలు కట్టడం, అలాగే అప్పులో కొంతభాగం తీర్చడంలో ఆర్థిక వెసులుబాటు లేకుండా పోయింది. రైతాంగం అప్పులు మాఫీ చేయడానికి ఎంత ఇబ్బందిపడ్డారో చూసాం. ఈ రుణ మాఫీ సైతం రైతులు అందరికీ చేయలేకపోయారు. ఇక కౌలు రైతుల రుణాల సమస్య తీవ్ర సవాలుగానే ఉంది. కాంగ్రెస్ ఏడాది పాలనలో కౌలు రైతులు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ మధ్యే ఇందిరా పార్కులో జరిగిన పబ్లిక్ హియరింగ్ (%ాబఎశ్రీఅఎ ఎముతీఅఅస్త్ర%)లో అలా భర్తలను కోల్పోయిన మహిళలు కళ్ళనీళ్ళు పెట్టుకొని తమ దీనగాథను మనసు చలించేలా చెప్పారు. సీనియర్ నాయకులు కోదండరెడ్డి నాయకత్వంలో ఒక కమిషన్ నేర్పాటు చేశారు. ఈ కమిషన్, బాధిత కుటుంబాలవారు ఎదుర్కొంటున్న సమస్యలు విని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి చేపట్టవలసిన చర్యల విషయమై ప్రభుత్వానికి సముచిత సలహాలు ఇస్తుంది. మరి వాటిని ఎలా అమలు చేస్తారో వేచి చూడవలసిందే.

రైతుల సమస్యకు అంతిమ పరిష్కార మార్గం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుపరచడమే. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస ధరను, స్వామినాథన్ సిఫారసు మేరకు నిర్ణయించి, అమలు చేయడమే పరిష్కారం. పారిశ్రామికవేత్తలు తాము ఉత్పత్తి చేసిన వస్తువుకు ధర నిర్ణయించి మార్కెటులో అమ్ముతారు. రైతాంగానికి ఆ వెసులుబాటు లేకపోవడం వ్యవసాయరంగ దుస్థితికి మూలకారణం. రైతుల దురవస్థలను తొలగించాల్సింది ఎవరు? ప్రభుత్వమే కదా. అది దాని విధ్యుక్త ధర్మం. ఆ బాధ్యతను నిర్వహించమనే పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రైతులు రాజీలేని పోరాటం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఈ సమస్యకు సరైన పరిష్కారంతో ప్రజల ముందుకు వస్తుందా అన్నది ఆ పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఈ దేశంలో నయా ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయే కదా? ఆ నమూనాని ఇప్పటి కేంద్ర ప్రభుత్వం అత్యంత వేగంగా అమలుచేస్తున్నది. ఈ అభివృద్ధి నమూనా సమస్యలు సృష్టిస్తుందే తప్ప పరిష్కారాలను కాదు. ఆ అభివృద్ధి నమూనా అమానవీయమైనదిగా ఉద్యోగాలను సృష్టించలేనిదిగా జోసెఫ్ స్టిగ్లిట్జ్ (నోబెల్ ఆర్థిక పురస్కార గ్రహీత) పేర్కొన్నాడు. ఈ అంశం మీద గత రెండు దశాబ్దాలుగా చాలామంది వ్రాస్తూనే ఉన్నారు. తెలంగాణలో లోతైన చర్చ కూడా జరుగుతున్నది. రాజకీయ పార్టీలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమిలోని ఇతర పార్టీలు ప్రత్యామ్నాయ నమూనాని ప్రతిపాదించగలవా అన్నది ఇప్పుడు మన దేశం ముందు ఉన్న చావుబతుకుల సమస్య.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగానే అమలు చేస్తోంది. గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ సరఫరా చేస్తున్నారు, ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించి పరిమితిని పదిలక్షలు చేసారు. అందరికీ నాణ్యమైన వైద్యం ప్రభుత్వ రంగంలో అందేలా చర్యలు తీసుకోవాలి. ఈ చర్యలు తీసుకున్నా తెలంగాణ ప్రభుత్వం తనకు తాను కొన్ని సమస్యలను సృష్టించుకుంటున్నది. పారిశ్రామికీకరణలో భాగంగా అమెరికా వెళ్ళి పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపింది. చాలా ఉత్సాహంగా ముందుకు వచ్చాయి ఫార్మా కంపెనీలు. కాని ప్రపంచంలో చాలా దేశాలు ఈ పరిశ్రమను వదులుకుంటున్నాయి. మందుల ఉత్పత్తి చాలా ఖర్చుతో కూడుకున్నది.. ఫార్మా పరిశ్రమలు విసర్జించే వ్యర్థ, విష పదార్థాలు పర్యావరణ భద్రతకు హాని చేకూర్చేవి. జల, వాయు కాలుష్యాలు సరేసరి. అందుకే సంపన్న దేశాలు ఆ పరిశ్రమలను అభివృద్ధి చెందుతున్న దేశాలకు తరలిస్తున్నాయి. కనుకనే భారత్ లాటి వర్ధమాన దేశాలు అడిగనదే తడవుగా చాలా పెద్ద ఎత్తున వస్తాయి. ఈ పరిశ్రమ అనుభవం దాని పర్యవసానం మన పటాన్‌చెరువు ప్రాంతాన్ని చూస్తే అర్థమవుతుంది. ఈ మొత్తం అనుభవాన్ని పాత్రికేయుడు చంద్రశేఖరశర్మ చాలా వివరంగా తన పుస్తకం 'ఒక విధ్వంసం'లో వ్రాసారు. ఆ పుస్తకాన్ని చదివినవారెవ్వరూ ఫార్మా పరిశ్రమను ఆహ్వానించరు. అలాగే ఇంధన సమృద్ధిని సమకూర్చుకోవడానికి ఇథనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# ఎస్ఎం కృష్ణ మృతికి ప్రధాని సంతాపం

మొదటి పేజీ తరువాయి

**కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ మృతిపట్ల భారత ప్రధాని నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు.**

ఇంటర్నెట్ డెస్క్: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ (92) మృతికి ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎస్ఎం కృష్ణ అసాధారణ నేత అని, జీవితాంతం ఆయన ఇతరుల కోసం పాటుపడ్డారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని.. ఆయన అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ప్రత్యేకంగా మౌలిక సదుపాయాల కల్పనపై ఎక్కువ శ్రద్ధ చూపేవారని పేర్కొన్నారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారని మోదీ కొనియాడారు. అనేక సార్లు తాను ఆయనతో సమావేశమయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబసభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో సీనియర్ నేతగా కొనసాగిన ఎస్ఎం కృష్ణ వివిధ కీలక పదవులు నిర్వహించారు. 1999-2004 మధ్య కర్ణాటక సీఎంగా ఆయన పనిచేశారు. ఆ సమయంలో బెంగళూరులో ఐటీ రంగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆ తర్వాత 2004 డిసెంబర్ నుంచి 2008 మార్చి వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం యూపీఏ హయాంలో 2009-2012 మధ్య విదేశాంగ మంత్రిగా ఎస్ఎం కృష్ణ పనిచేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచారు.

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి: కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణవార్త బాధించిందన్నారు. పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో స్నేహపూర్వకంగా పోటీపడేవాళ్లమన్నారు. ప్రజల సంక్షేమానికి ఎప్పుడూ ప్రాధాన్యతనిచ్చే నిజమైన నాయకుడు ఎస్ఎం కృష్ణ అని కొనియాడారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబసభ్యులు, స్నేహితులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

# కుటుంబ వివాదం.. స్పందించిన మోహన్‌బాబు

మొదటి పేజీ తరువాయి

వాటిని పరిష్కరించుకుంటామని తెలిపారు. కుటుంబ వివాదం నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నో కుటుంబాల సమస్యలను తాను పరిష్కరించినట్లు మోహన్‌బాబు చెప్పారు. చాలా కుటుంబాలు కలిసేలా చేశానన్నారు.

**సన్నిహితుల సమక్షంలో చర్చలు**

మరోవైపు కుటుంబ వివాదం నేపథ్యంలో మోహన్‌బాబు నివాసంలో చర్చలు జరుగుతున్నాయి. జల్‌పల్లిలోని నివాసంలో సన్నిహితుల సమక్షంలో మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. సోమవారం పెద్ద మనుషుల సమక్షంలో మోహన్‌బాబు, మనోజ్ వివిధ అంశాలపై చర్చించినట్లు సమాచారం. నేడు విదేశాల నుంచి విష్ణు తిరిగి రావడంతో ఈ ముగ్గురూ చర్చలు జరుపుతున్నారు.

**నా పరువు మర్యాదలను కావాలనే తీసే ప్రయత్నమిది: మంచు మనోజ్**

మంచు కుటుంబంలో జరుగుతోన్న వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మోహన్‌బాబు, మనోజ్ ఇద్దరూ పరస్పర ఆరోపణలు చేసుకుంటూ లేఖలు విడుదల చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు తమపై దాడి చేశారని, తనకు, తన భార్యకు ప్రాణహాని ఉందని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మంచు మనోజ్ సోమవారం ఫిర్యాదు చేశారు. మరోవైపు మనోజ్‌తో తనకు ప్రాణహాని ఉందని మోహన్‌బాబు లేఖ ద్వారా రాచకొండ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో మంచు మనోజ్ , ఆయన భార్య మౌనికపై కేసు నమోదైంది.

# కేజ్రీవాల్ 'అద్దాల మేడ' వీడియో.. ఖండించిన ఆప్



దిల్లీ సీఎం నివాసం వీడియోను భాజపా సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించింది. దీన్ని ఆప్ తీవ్రంగా ఖండించింది.

దిల్లీ: మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న దేశ రాజధాని దిల్లీలో 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. తనను తాను సామాన్యుడిగా చెప్పే మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్.. అధికారంలో ఉన్న సమయంలో రూ.కోట్లు ఖర్చుపెట్టి ముఖ్యమంత్రి నివాసానికి మార్పులు చేశారని భాజపా కొంతకాలంగా ఆరోపిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అందుకు సంబంధించి ఓ వీడియో విడుదల చేయడం తాజా వివాదం రాజుకుంది. ప్రజాధనం ఉపయోగించి కేజ్రీవాల్ ఇంద్రభవనాన్ని నిర్మించుకున్నారని భాజపా మండిపడింది. దీన్ని ఆప్ తీవ్రంగా ఖండించింది. అసలేం జరిగిందంటే..?

భాజపా దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ తన 'ఎక్స్' ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న దిల్లీ సీఎం బంగ్లా వీడియో అది. దీన్ని గతంలో అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా అభివర్ణించిన భాజపా నేత.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్ నిర్మించుకున్నారని మండిపడ్డారు.

ఆ బంగ్లాలో మార్బుల్ గ్రానైట్ లైటింగ్ కోసం రూ. 1.9కోట్లు, ఇతరత్రా సివిల్ వర్క్ కోసం రూ. 1.5కోట్లు, జిమ్, స్పా వంటి వాటి కోసం రూ. 35లక్షలు.. ఇలా మొత్తంగా రూ. 3.75కోట్లు ఖర్చు చేసి ఈ భవనాన్ని లగ్జరీగా మార్చుకున్నారని ఆరోపించారు. "కామన్ మ్యాన్ అని చెప్పే కేజ్రీవాల్.. తన పిల్లలపై ప్రమాణం చేసి అబద్ధాలు చేశారు. ప్రభుత్వ నివాసం, కారు ఏవీ తీసుకోలేదన్నారు. కానీ, దిల్లీ ప్రజల సొమ్మును ఇలా దోచుకున్నారు" అని భాజపా నేత దుయ్యబట్టారు.

ఈ వీడియోపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. భాజపా నిరాధార ఆరోపణలు చేస్తోందని, అసలైన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లిస్తోందని ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా మండిపడ్డారు. "విద్య, ఆరోగ్య సంస్కరణల గురించి ప్రజలు అడుగుతుంటే.. వారు మాత్రం బంగ్లాల గురించి మాట్లాడుతున్నారు" అని ఎద్దేవా చేశారు.

కేజ్రీవాల్ అధికారంలో ఉన్న సమయంలో సీఎం నివాసంలో మరమ్మతుల కోసం రూ.కోట్లు ఖర్చుపెట్టారంటూ భాజపా కొద్ది నెలల క్రితం ఆరోపించింది. దీనిపై ఈ ఏడాది సెప్టెంబరులో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. బంగ్లా నిర్మాణం సమయంలో టెండర్ నిబంధనల ఉల్లంఘన జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఇప్పటివరకు దీనిపై రెగ్యులర్ కేసును నమోదు చేయలేదు.

# రాహుల్‌జీ మీరు చేసింది సరైనదైతే.. మిమ్మల్ని అనుసరించిన మాకెందుకు అనుమతి లేదు..? : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అదానీ వ్యతిరేక నిరసనల్లో కాంగ్రెస్ ద్వంద్వవైఖరి పాటిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో ఒకలా, తెలంగాణ అసెంబ్లీలో మరోలా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

'రాహుల్ జీ ఇది ఎలాంటి వంచన..? పార్లమెంట్‌లో అదానీ - మోదీ (గూఖుఅఅ-వీశీఒఅ) ఫొటో ఉన్న టీషర్ట్ ధరించడం మీకు సరైనదే అయితే.. మీ అడుగుజాడల్లో నడిచి తెలంగాణ అసెంబ్లీలో అదానీ - రేవంత్ (గూఖుఅఅ-=వఋుత్ష్ర) వ్యవహారాన్ని బయటపెట్టడానికి మాకు ఎందుకు అనుమతి లేదు..? దీనికి సమాధానం చెప్పండి' అంటూ కేటీఆర్ నిలదీశారు. ఈ మేరకు రాహుల్.. మోదీ - అదానీ చిత్రాలతో ఉన్న టీషర్ట్‌లను ధరించిన ఫొటోలను ట్వీట్‌కు జతచేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

అసెంబ్లీ సమావేశాల తొలిరోజే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించింది. అదానీ-రేవంత్ మధ్య చీకటి బంధాన్ని తెలంగాణ ప్రజలకు తెలిపేలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అదానీ, రేవంత్ ఫొటోలు ముద్రించిన టీ-షర్టులను ధరించగా, లోపలికి వెళ్లేందుకు పోలీసులు అభ్యంతరం వ్యక్తంచేశారు. తమకు నిరసన తెలిపే హక్కు లేదా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోలీసులను ప్రశ్నించారు. అయినా అనుమతించకపోవడంతో రోడ్డుపైనే నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీకి వెళ్లేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో కొద్దిసేపు ఎమ్మెల్యేలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉండటంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు.

# సర్కారు కొత్త రూల్..!

మొదటి పేజీ తరువాయి

రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారు ప్రజా పాలన అంటూ గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త నిబంధనలను అమలు చేస్తున్నది. తెలంగాణ శాసనసభ ఆవరణలో ఫొటోలు, వీడియోలు చిత్రీకరణపై నిషేధం విధించింది. ఈ మేరకు శాసనసభ లాబీల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రతిపక్షాల ఆందోళనల ఫొటోలు, వీడియోలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ సర్కారు ఈ చర్యలకు దిగిందనే పలువురు విమర్శిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం నుంచి నిన్న మొన్నటి వరకు శాసనసభ ఆవరణలో ఎవరైనా, ఎప్పుడైనా ఫొటోలు, వీడియోలు తీసుకునేందుకు అవకాశం ఉండేది. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో టీవీ ఛానెల్స్ లైవ్ ఇవ్వొద్దని మాత్రం చెప్పేవారని.. ఫొటోలు, వీడియోల చిత్రీకరణపై ఎలాంటి ఆంక్షలు లేవని గుర్తు చేస్తున్నారు. తాజా కాంగ్రెస్ సర్కారు అసెంబ్లీ శీతాకాల సమావేశాల నేపథ్యంలో కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. ప్రజా పాలన అంటూ ఎక్కడికక్కడ.. నిర్బంధకాండను అమలు చేస్తున్న సర్కారుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రపతి శీతాకాల విడిది ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రత్యేక బృందాలను నియమించాలని అటవీ శాఖ ఉన్నతాధికారులను సీఎస్ ఆదేశించారు.

బందోబస్తు, ట్రాఫిక్, అగ్నిమాపక, నిరంతర విద్యుత్ సరఫరా, రోడ్ల మరమ్మతులు, పరిసరాల పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు పకడ్బందీగా చేయాలని వివిధ శాఖలను సీఎస్ ఆదేశించారు. సమావేశంలో హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజీపీ జితేందర్, ఆర్అండ్ బీ ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్, అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార శాఖ ప్రత్యేక సీఎస్ హరీష్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

# అమెరికాలో చదువులు.. భారతీయ విద్యార్థులకు భారీగా తగ్గిన వీసాలు

విదేశాల్లో పైచదువులు చాలామంది కల. అందులోనూ అమెరికాలో ఉన్నతవిద్య అభ్యసించేందుకు మరింత ఎక్కువ ఇష్టపడుతుంటారు. అలా మన దేశం నుంచి ఏటా వేల మంది విద్యార్థి వీసాలపై అగ్ర రాజ్యానికి వెళ్తుంటారు. అయితే, ఈసారి ఆ సంఖ్యలో భారీ తగ్గుదల కన్పించడం గమనార్హం. ఈ ఏడాది తొలి 9 నెలల్లో భారతీయ విద్యార్థులకు జారీ చేసే ఎఫ్-1 స్టూడెంట్ వీసాలు 38శాతం తగ్గాయి. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ గణాంకాలు వెల్లడించాయి.

బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ నెలవారీ నివేదికల డేటా ప్రకారం.. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు మధ్య 64,008 మంది భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలను జారీ చేశారు. గతేడాది ఇదే సమయంలో ఈ సంఖ్య 1,03,495గా ఉండటం గమనార్హం. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే తొలిసారి. 2021 తొలి తొమ్మిది నెలల్లో 65,235 మందికి ఎఫ్-1 విద్యార్థి వీసాలు ఇవ్వగా.. 2022 జనవరి-సెప్టెంబరు మధ్య 93,181 మంది భారతీ విద్యార్థులకు వీసాలు దక్కాయి.

అయితే, ఈసారి భారతీయులకు మాత్రమే కాదు.. చైనా విద్యార్థులకు జారీ చేసిన వీసా ల్లోనూ 8శాతం తగ్గుదల కన్పించింది. గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లో 73,781 మంది చైనీస్ విద్యార్థులకు వీసాలు అందాయి.




గతేడాది ఇదే సమయంలో ఈ సంఖ్య 80,603గా ఉంది. ఇదిలాఉండగా.. అమెరికాలోని అంతర్జాతీయ విద్యార్థుల్లో తొలిసారిగా భారత్ అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. అక్కడ ఉన్న విదేశీ విద్యార్థుల్లో ఎన్నోఏళ్లుగా ప్రథమస్థానంలో ఉన్న చైనాను ఈసారి మన దేశం వెనక్కి నెట్టింది. గత విద్యా సంవత్సరం(2023-24) నాటికి 3.30 లక్షల మంది విద్యార్థులతో భారత్ తొలిస్థానంలో నిలిచింది. చైనా విద్యార్థుల సంఖ్య 2,77,398 మాత్రమే. అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థులు 11.26 లక్షల మంది ఉండగా.. వారిలో 29 శాతం మంది మన వాళ్లేనట..!

**ఏంటీ ఎఫ్-1 వీసా?**

ఎఫ్-1 వీసా అనేది నాన్-ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో ఫుల్ టైమ్ విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది. అగ్రరాజ్యంలోని విద్యాసంస్థలు ఏటా రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు- డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మన విద్యార్థులు అధికంగా వెళ్తుంటారు.

## గట్టుప్పల లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**కరపత్రం ప్రతినిది రమేష్ :డిసెంబర్10)**
గట్టుప్పల మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తేలంగాణ తల్లి విగ్రహ రూపు మార్చడం దారుణమన్నారు, బతుకమ్మ తెలంగాణ ప్రత్యేక పండుగ అని అలాంటి బతుకమ్మను తొలగించి హస్తం పార్టీ గుర్తు పెట్టడన్నీ వ్యతిరేకించారు, ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోరిగే సతయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి అశోక్ చీలుకురి ఆంజయ్య, పున్న కిషోర్,బరిగెల లింగయ్య కర్నాటి అబ్బయ్య బిమగని యాదయ్య దోర్నాల అమరేందర్ పురుషోత్తం, పెదగని శ్రీనివాస్, జెల్ల ఆంజయ్య ఐశ్వరప్ప జగన్, నాగేష్, వెంకటేశం హనుమంతు,గంజి కృష్ణయ్య కర్నాటి శ్రీనివాస్ జెల్లు, ఆనంద్ గజావెల్లి లక్ష్మయ్య, దుబ్బాక మల్లేశం రాజు ,అయ్యోద్య,, లాక్కు నరేష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు సేవచేయడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యం


### :- బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత



**భువనగిరి కరపత్రం ప్రతినిధి):-**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్ తో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గా ఉన్న అప్పటి ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య అనేక సేవలు చేశారు. ఇప్పుడు బీర్ల ఫౌండేషన్ ఛైర్ పర్సన్ గా బీర్ల అనిత ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తూ అదేవిధంగా ఉచిత అంబులెన్స్ తో సేవలందిస్తు ఎంతో మంది ప్రాణాలకు ఉపిరిణిస్తున్నారు.నిరుపేద అడబిడ్డ పెళ్లిళ్లకు ఆర్థిక సహాయలు,కానుకలను అందజేస్తూ ఆసరాగా బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత అన్నారు. మోటకొండూరు మండల చావపూర్ గ్రామానికి చెందిన గంగపురం రేణుక శంకర్ కూతురు వివాహానికి,రాజపేట మండలం చల్లురు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబి కూతురు వివాహానికి,యాదగిరిగుట్ట న్యూ గుండ్లపల్లికి చెందిన వడ్డేమాన్ భార్గవి,దీపక్ కుమార్ కూతురు వివాహానికి,యాదగిరిపల్లి కి చెందిన సురేష్ గాయపడగా వారి కుటుంబాలకు సహాయం చేసి బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు.అదేవిధంగా ఉచిత అంబులెన్స్ సౌకర్యం కోసం 8297107108 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా బిర్లా ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు.

## పీర్జాదిగూడలో తెలంగాణ తల్లికి క్షిరాభిషేకం..


**- తెలంగాణ తల్లి విగ్రహం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీశారు.**
**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మార్చాలనుకోవటం మూర?త్వం. .**




**మేడిపల్లి కరపత్రం**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ప్రజలను అవమాన పరిచే విధంగా ఉందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహానికి నిరసనగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట మున్సిపల్ కార్పొరేషన్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి క్షమాపణ చెపుతు క్షిరాభిషేకం చేశారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చక పొగ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతిసేల విగ్రహంలో మార్పులు చేశారాని, తెలంగాణ తల్లి విగ్రహం పోరాటంతో నెలకొల్పబడిన రూపమని అది తెలంగాణ కోసం పోరాడి తెచ్చుకున్న వారికే ఆ మమకారం తెలుస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల వెంటే ఉంటామని పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ సామలబుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు లేతాకుల రఘూపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి,మీసాల కృష్ణ,చక్రపాణి గౌడ్,ఉప్పరి విజయ్,యాసారం శ్రీనివాస్, జోగిరెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**సిరిసిల్ల డిసెంబర్ 10 నేటితరం**
కోరుట్ల పట్టణం లో యూసఫ్ నగర్ కు చెందిన .నర్సా గౌడ్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 1,50,000/- రూపాయలు మంజూరు చేపించారు..అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.12921/CMRF-LOC/2024, Dated:09-12-2024

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the Sri Srinivas Aadi , Hon'ble Vemulawada - Govt WHIP, dt.:07-12-2024

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Sri. P. Narsagoud, C/O Sri. P. Narsimlu, H.no.4-37, Yousefnagar, Korutla, to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.1,50,000/-(Rupees One Lakh Fifty Thousand Only) to undergo TOTAL KNEE REPLACEMENT.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
(Vemula Srinivasulu)

Copy to:
Sri Srinivas Aadi ,
Hon'ble Vemulawada - Govt WHIP
Sri. P. Narsagoud,
C/O Sri. P. Narsimlu,
H.no.4-37, Yousefnagar, Korutla,

# లోకం చుట్టిన వీరుడు

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

**ర్యాగ కృష్ణయ్య అందరికీ తెలిసిన పేరు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశాడు.**



ప్రస్తుతం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా ఉన్న కృష్ణయ్య గారి వయస్సు 70 సం.లు.భార్య ఇద్దరు పిల్లలున్న కృష్ణయ్య గారు అలుపెరుగని బీసీ సంక్షేమ పోరాట యోధుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు.బీసీ ల సంక్షేమం కొరకు పని చేస్తున్నా రాజకీయ అధికారానికి తన ఉద్యమం ఉపయోగపడలేదని ఇప్పటికి నాలుగు పార్టీలు మారి అధికార పదవులు పొందాడు.ఆర్.కృష్ణయ్య 2014లో తెలుగుదేశం పార్టీలో చేరి, ఎల్బీ నగర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి ముద్దగోని రామ్మోహన్ గౌడ్ పై 12525 ఓట్ల మెజారిటీతో గెలుపొంది తొలిసారి చట్ట సభల్లోకి అడుగుపెట్టాడు.2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో టీడీపీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరి మిర్యాలగూడ నుండి పోటీ చేసి ఓటమి పాలయ్యాడు.ఆర్.కృష్ణయ్యను రాజ్యసభ అభ్యర్థిగా వైఎస్సార్‌సిపి ప్రకటించింది.2022లో వైసిపి నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఆర్.కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే 2024 శాసనసభ ఎన్నికలలో రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధికారం కోల్పోయాక వైసీపీ పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి సెప్టెంబర్ 24న రాజీనామా చేశాడు.ఇప్పుడు ఆర్. కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా 2024 డిసెంబర్ 9న బీజేపీ రాజ్యసభకు నామినేట్ చేసింది.కృష్ణయ్య ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుడు.గతంలో టిడిపి, కాంగ్రెస్, వై.ఎస్.ఆర్.సి.పి పార్టీలతో సహజీవనం చేసి విడాకులు తీసుకుని ప్రస్తుతం బిజెపితో సహజీవనం ప్రారంభించాడు.అందుకే కృష్ణయ్య ను "లోకం చుట్టిన వీరుడు" అని ముద్దుగా పిలుచుకుంటారు.ఇక తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీలో చేరితే సంపూర్ణ తీర్థ యాత్రలు పూర్తవుతాయని విమర్శకులు అంటున్నారు.హక్కుల కోసం పోరాటం తప్పితే బిసి లు ఒక రాజకీయ శక్తిగా రూపొందలేక పోతున్నారు.అందుకే సుదీర్ఘ ప్రజా జీవితంలో అధికార యోగం పొందలేక పోయిన కృష్ణయ్య గారు ఇలా పార్టీల సహకారంతో పదవులు పొందుతున్నారని అనుకోవచ్చు.ఏదేమైనా కృష్ణయ్య గారు ఒక రాజకీయ సైద్ధాంతిక భూమిక తో ఏదో ఒక పార్టీకి అంకితమైతే మంచిదని విశ్లేషకుల అభిప్రాయం.

# తెలంగాణ తల్లిని ఎవరైనా అవహేళన చేస్తే నాలుక కోస్తాం.. తస్మాస్ జాగ్రత్త

**:- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**భువనగిరి కరపత్రం**
తినిందితెలంగాణ తల్లిని అవహేళన చేస్తే నాలుక కోస్తాంమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హైదరాబాద్ లోని సీఎల్పీ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ తల్లి పైన బీఆర్ఎస్ అత్యంత హేయమైన, నీచమైన రాజకీయాలు చేస్తోందన్నారు.తల్లివిగ్రహావిష్కరణ తర్వాత కూడా దీక్షలు, ధర్నాలు చేయడం వారి అహంకారానికి పరాకాష్టన్నారు. పదేళ్ల లో తెలంగాణ తల్లి విగ్రహానికి ఎందుకు అధికారిక గుర్తింపు ఇవ్వలేదో ముందు సమాధానం చెప్పాలన్నారు. తల్లి విగ్రహాన్ని ఎందుకు అధికారంగా ప్రతిష్టించలేదు..?.ప్రశ్నించారు.తెలంగాణ భవన్ లో పెట్టుకున్న విగ్రహాన్నే అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేయడం పరాకాష్ట ప్రతి రూపం అన్నారు .తెలంగాణ తల్లి విగ్రహం పై కేసీఆర్ కుట్ర లు చేశాడని..తెలంగాణ పిత గా తన విగ్రహాన్ని ఏర్పాటు చేయించుకోవాలనే తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించలేదున్నారు.తాను చనిపోయేంత వరకు తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ నే అధికారంలో ఉంటుందని కేసీఆర్ భావించాడు..అందుకే తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ప్రతిష్టంచలేదన్నారు.తన మరణం తర్వాత తెలంగాణ పిత గా తన విగ్రహాన్ని పెట్టించుకోవాలన్నదే




కుట్ర చేసారని,ఉద్యమ సమయంలో మొట్టమొదటగా తెలంగాణ తల్లి విగ్రహన్నీ ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం బేగం పేట గ్రామంలో ఇలంతో రుపమ్ తోనే విగ్రహాన్ని నెలకొల్పిరన్నారు.మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ఆమోదయోగ్యమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు..ఆ విగ్రహంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆడబిడ్డ ను చూసుకుంటున్నారు..ఆకుపచ్చని రంగులో తల్లి విగ్రహం చూస్తుంటే ఆనందం తో ఒళ్ళు పులకరించి పోతుంది..ఇలాంటి అద్భుతమైన తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, శిల్పి కి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూసి ఓర్వ లేక బీఆర్ఎస్ ధర్నాలు, దీక్షలు అంటోంది..తెలంగాణ భవన్ లో కవిత దీక్ష చేస్తున్నారు..? ఆమె దీక్ష ఎందుకని ప్రశ్నించారు..? తెలంగాణ తల్లి విగ్రహం తనలా లేదని ఆమె దీక్ష చేస్తుందా..? నీ లాగా వజ్ర వైడూర్యాలు, కిరీటాలు, ధగధగా మెరిసే పట్టు చీరలు తెలంగాణ తల్లికి లేవని బాధ పడుతున్నావా..? అని ఒక చేతిలో లిక్కర్ బాటిల్ పెట్టి ఫామ్ హౌస్ లు, గెస్ట్ హౌస్ ల్లో తెలంగాణ తల్లి ఉన్నట్లు పెట్టాలా.? కొంచెమైనా సిగ్గుండాలి మాట్లాడటానికి ఆయన అన్నారు.ఏ మొహం పెట్టుకొని దీక్ష చేస్తున్నారు..?..తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారంగా ఎందుకు ప్రతిష్ట లేదని మీ అయ్య ఫామ్ హౌస్ ముందు దీక్ష చేయి..అమ్మ ను మార్చారని కేటీఆర్ అంటున్నాడు.. మాట్లాడటానికి సిగ్గుండాలి .ఎంమీరు కనీసం అమ్మ ను గుర్తించని బిడ్డలు మీరు.. అమ్మ ను అనాధ చేసిన నీచులు, రాక్షసులు, కిరాతకులు మీరు తెలంగాణ తల్లిని అనాథ గా మార్చి తెలంగాణ భవన్ లో బందీ చేసింది మీరు..అమ్మ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు.. మా ముఖ్యమంత్రి అమ్మ ను గుర్తించి, సగర్వంగా సచివాలయంలో నడిబొడ్డులోప్రతిష్టించారు..అమ్మకు తెలంగాణ రూపాన్ని ఇచ్చి రాష్ట్ర ప్రజల ఇలవేల్పుగా మార్చారు.కేటీఆర్ ఇక కాస్కో.. తెలంగాణ తల్లి అవహేళన చేస్తే ఎవరిదైనా సరే నాలుక కోస్తాం.తస్మాస్ జాగ్రత్త అని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

# ఈ తెలంగాణ తల్లి ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలి.

## ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

**కరీంనగర్ రూరల్ కరపత్రం డిసెంబర్ 10**



గతంలో తెలంగాణ తల్లి కేసీఆర్ తల్లిగా, కల్వకుంట్ల కుటుంబం తల్లిగా, టిఆర్ఎస్ తల్లిగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే తెలంగాణ తల్లి అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉండాలని కోరుకుంటున్నామని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు గత 10 సంవత్సరాలుగా దోపిడి రాజ్యం నడిచింది అన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టులను కట్టకూడని విధంగా కట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ధరణి పేరుతో 22 లక్షల ఎకరాల భూమిని సమస్య ఆత్మకంగా మార్చారని అన్నారు. ప్రతి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎకరాల కొద్ది ఫామ్ హౌస్ లు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లు నిధులు, నియామకాలు ఉద్యోగాలు ఇచ్చే తల్లి ఇప్పుడు కావాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామన్నారు.ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉన్నందున కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ ఓబీసీ ఈ బీసీలకు రైతులకు కార్మికులకు , నిరుద్యోగ యువకులకు అందరికీ న్యాయం జరిగితేనే ఈమెను తెలంగాణ తల్లిగా అందరు భావిస్తారు అన్నారు. గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లు 40 అసెంబ్లీల్లో 12 లక్షలు ఉన్నారని ఆయన తెలిపారు. కావున నాలుగు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీలు ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తరపున నేను అడుగుతున్నాను అన్నారు.ఈమీడియ సమావేశంలో సిగిరి శ్రీధర్, బోయిన్పల్లి చంద్రయ్య, గజ్జల రవీందర్ ,రామ్ రెడ్డి ,బాబు రెడ్డి , రవీందర్ యాదవ్ , బండ ప్రసాద్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ హక్కులు ప్రతి విద్యార్థిని విద్యార్థులు అందుకోవాలి

- విద్యార్థిని విద్యార్థులు డా. బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- అంకితభావంతో చదువుతూ ఉపాధ్యాయుల స్ఫూర్తిగా తల్లిదండ్రుల కలల్ని సాఫల్యం చేయాలి
- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్: రమేష్
- బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిష్టారెడ్డి
- బొల్లారం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి
- ప్రముఖ సంఘ సేవకురాలు పారా లీగల్ వాలంటరీ శారద





**కరపత్రం దినపత్రిక: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం తెలంగాణ మోడల్ స్కూల్లో అంతర్జాతీయ పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుతన ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్: రమేష్ విచ్చేయగా తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు అధ్యాపక బృందం న్యాయమూర్తి రమేష్ ను స్వాగతించి ప్రత్యేకంగా గౌరవిస్తూ పుష్పగుచ్ఛాన్ని విద్యార్థులు అందజేయడం జరిగింది, అనంతరం న్యాయమూర్తి అంతర్జాతీయ పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలుతెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగం, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు విధులు బాధ్యతలను, విద్యార్థులకు తెలియజేస్తూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే , లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని, భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుల్ని సంపూర్ణంగా పొందుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు అంకితభావంతో శక్తి వంచన లేకుండా లక్ష్యసాధలతో ఉన్నత చదువులు చదువుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు, ఆడ మగ అనే తేడా లేకుండా భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును దృష్టిలో పెట్టుకుని అన్ని రంగాలలో నైపుణ్యతను సాధించి వివిధ రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు, తల్లిదండ్రుల కన్నా కలల్ని సాఫల్యం చేయడం కోసం గొప్ప గొప్ప చదువులు చదివి తల్లిదండ్రుల, గురువుల ఆకాంక్షను నెరవేర్చాలన్నారు,
విద్యార్థులు సామాజిక మాధ్యమాలు వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వదిలి గురువులు బోధించిన పాఠాలను శ్రద్ధగా విని పోటీ పరీక్షలలో పాల్గొని గొప్ప విజయాలు సాధించాలన్నారు, విద్యార్థులు ఇతరుల మోసగాళ్ల మాయ మాటలకు ప్రలోభాలకు లోను కాకుండా తమ తమ జీవితాలను మీరే తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు, విద్యార్థులు, గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టపరమైన సమస్యలు ఏదైనా తలెత్తినప్పుడు తగు సలహాలు సూచనలు పొందుటకు న్యాయపరమైన సమస్యలను న్యాయస్థానంలో వాదనలు వినిపించి న్యాయాన్ని పొందుటకు న్యాయవాదులను తమరు ద్వారా వాదించుటకు ఉచితంగా పొందుటకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ను ఆశ్రయించవచ్చు అన్నారు, అదేవిధంగా బాల కార్మిక వ్యవస్థ వెట్టి చాకిరి బాల్య వివాహాలు నిర్మూలించుటకు ఈ ఉదంతాలను రూపుమాపడం కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చి బాధితులను రక్షించి వారికి చట్టపరమైన సహాయాన్ని అందించుటకు సహాయపడాలి అన్నారు,అనంతరం బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిష్టారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చరవానిలలో అవసరం లేని పోస్టులు పెట్టి మోసాలకు లోను కావద్దన్నారు,
విద్యార్థిని విద్యార్థులు ఏదైనా అగ్ని చాలు జరిగే ప్రమాదాలు కనిపించినప్పుడు పోలీసు అధికారులకు సమాచారం అందించి పోలీస్ శాఖ ద్వారా చట్టపరమైనటువంటి సహాయాన్ని అందుకొని స్వీయ రక్షణ పొందవచ్చు అన్నారు,
ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ తెలంగాణ మోడల్ స్కూల్ కి న్యాయమూర్తి గారు విచ్చేసి విద్యార్థినికు భారత రాజ్యాంగం హక్కులు బాధ్యతలు విధులు తెలియజేస్తూ పలుచట్టాలని పరిచయం చేస్తున్నందుకు తెలంగాణ మోడల్ స్కూల్ ద్వారా అధ్యాపక బృందం ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుటకు సంపూర్ణ సలహాలు సూచనలు ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు,ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకురాలు, ప్యారా లీగల్ వాలంటరీ శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది,

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.. ఇద్దరిపై కేసు నమోదు..

- వీణవంక ఎస్సై తోట తిరుపతి..



**కరపత్రం ప్రతినిధి,వీణవంక, డిసెంబర్ 10.**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జాన అరవింద్, కేశవేణి వెంకటేష్ లు ట్రాక్టర్లలో, మంగళవారం ఉదయం ఎలాంటి అనుమతులు లేకుండా , అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా వల్బాపూర్ గ్రామ శివారులో వీణవంక పోలీసులు పట్టుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించి, ఇరువురి పై కేసు నమోదు చేయడం జరిగిందని, వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

## మండల స్థాయి గణితం ప్రతిభ పోటీల నిర్వహణ...

- విజేతలకు ప్రశంస పత్రాలు అందజేత...
- మండల విద్యాధికారిణి శోభారాణి..

**కరపత్రం ప్రతినిధి,వీణవంక, డిసెంబర్ 10.**
వీణవంక మండల స్థాయిలో గణిత ప్రతిభ పోటీలను మంగళవారం జడ్.పి.హెచ్.ఎస్ వీణవంకలో నిర్వహించారు. ఈ ప్రతిభ పోటీలలో ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు 25 మంది పాల్గొన్నారు. తెలుగు మాధ్యమం విభాగంలో ఎస్ దేవి ప్రియ, పి సునీత జడ్పిహెచ్ఎస్ చల్లూరు, ఆంగ్ల మాధ్యమ విభాగంలో ఏం మిత్రవిందా, కే శివాజీ, పి సాయిబాబా జడ్పీహెచ్ఎస్ చల్లూరు, ఆంగ్ల మాధ్యమం రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో కే నిఖిల్, పి ప్రణీత మోడల్ స్కూల్, పి సంజన కేజీబీవీ వీణవంక విద్యార్థులు విజేతలుగా నిలువగా, మండల విద్యాధికారిణి శోభారాణి చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు గణిత ప్రతిభ పోటీల ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ వీణవంక ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, వెంకట నర్సింహారెడ్డి, సురేష్ బాబు, చంద్రమౌళి, మహేందర్ రెడ్డి, స్వప్న, హలీమా, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.



## ఈత చెట్టు నుండి జారీ పడి నల్లగోని వీరయ్య గౌడ్ కి తీవ్ర గాయాలు..

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, డిసెంబర్ 10.**
వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన నల్లగోని వీరయ్య గౌడ్ మంగళవారం ఉదయం ఈత చెట్టు ఎక్కుతూ.. మోకు జారడంతో ప్రమాదవశాత్తు కింద పడిపోగా, చెయ్యి విరిగి, తీవ్ర గాయాలు కాగా, చుట్టుపక్కల వారు,కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని సివిల్ ఆస్పత్రికి తరలించడం జరిగిందని, రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద గౌడ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని,గౌడ సంఘం నాయకులు గ్రామస్తులు కోరుతున్నారు.



## ఆశ కార్యకర్తలకు శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలి...

- ఉద్యోగ భద్రత కల్పించాలి....
- ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు....




**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 10**
ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజల ఆరోగ్యానికి సేవలు అందిస్తున్నారని, శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని శంకరపట్నం మండల ఆశా కార్యకర్తల సంఘం నాయకురాలు లలిత, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా కార్యకర్తల కు ఉద్యోగ భద్రత శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని రాష్ట్ర సంఘం పిలుపునిచ్చింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆశా కార్యకర్తలు ముందస్తు అరెస్టు చేసి కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం నాయకురాలు లలిత మాట్లాడారు. తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం ఎన్నికల సమయంలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన మాట ప్రకారం శ్రమకు తగ్గ వేతనం చెల్లించి, ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఏర్పాటు సంవత్సర కాలం పూర్తి చేసుకొని ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల కార్యక్రమాల్లో ఆశా కార్యకర్తలను గుర్తించి తమకు వరాలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆశ కార్యకర్తలపై వరాలు కురిపించి, ఇచ్చిన మాట నెరవేర్చుకుంటాడని ఎదురు చూశామని, ఆశా కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వము వెట్టిచాకిరి చేయిస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వము ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఆశా వర్కర్ల సంఘం పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టగా కార్యక్రమానికి బయలుదేరుతున్న కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లోని అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలను ముందస్తుగా కేశవపట్నం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం స్పందించి ఆశ వర్కర్ల శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలని కోరారు లేకుంటే ఆందోళనలో ఉధృతం చేస్తామని, అరెస్టులతో, ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశా కార్యకర్తలు రామగిరి రాజమణి, పి లలిత, జహేద, డి సుజాత, లత కోమల ,పుష్ప, లక్ష్మి, బూతుల్ పాష, విజయ, సంధ్యా, స్వరూప, అమృత, రాధ ల తోపాటు వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ లు ,ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డా. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్
- ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా నాయకులు జిల్లా రాములు
- ఏకుల రాజారావు బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు ప్రభుత్వానికి డిమాండ్




**కరపత్రం తెలుగు దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
నల్గొండ జిల్లా స్థానిక దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న 4500 కోట్లను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్డీఓ కువినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డా.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ పిల్లలకు పెండింగ్స్ స్కాలర్షిప్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసి చదువుకు దూరం చేసేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. దాంతోపాటు బీసీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవన నిర్మాణం కనీస వసతులు ఏర్పాటు చేస్తూ విదేశీ విద్యకు 25 లక్షలు స్టైపాండ్ రూపంలో స్కాలర్షిప్లను ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్లో ప్రతి సంవత్సరానికి ప్రతి విద్యార్థికి 20వేల వరకు స్కాలర్షిప్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, కూరెళ్ళ కృష్ణ చారి,ఏకుల రాజారావు, కొండ లంతా, ఆల్ ఇండియా సమత.సైనిక్ దళ్ కన్వీనర్ జిల్లా రాములు, రెడ్డి కోటేష్ ,కానుగుల మోహన్, మాకం చంద్రమౌళి, తూటపల్లి శీను, పున్న వెంకటేష్,అంజి గౌడ్, ముసిని సత్యం, ప్రవీణ్, ప్రైవేట్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

మెదక్ జిల్లా చిలప్ చెడ్ మండలం జగ్గంపేటలో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య పల్పడ్డాడు. పోలీసులు, మృతుడి కుటుంబాలు సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేట గ్రామానికి చెందిన రైతు నాగనోల్ల పోచయ్య (50) ఇల్లుకట్టి అప్పులు చేశాడని, అప్పు తీర్చే మార్గం కనబడక తీవ్ర మనస్థాపం చెంది సోమవారం బయటికి వెళ్తున్న అని చెప్పి బయటకు వెళ్ళిపోయాడు. ఇంటికి రాకపోవడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు వెతకగా పోచయ్య తమ్ముడు శ్రీను పొలంలో పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోచయ్యకు ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. చిలప్ చెడ్ ఎస్సై నర్సింలు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం కోసం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య నాగనోళ్ల శేకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

